# టెండరు విలువలో 0.1 శాతం నాక్ నిధికి

## తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగు విభాగాలు, కార్పొరేషన్లు చేపట్టే ప్రాజెక్టుల అంచనా వ్యయంలో 0.1 శాతాన్ని జాతీయ నిర్మాణ అకాడమీ(నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్-నాక్)కు మూలనిధిగా వసూలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణ రంగానికి చెందిన ఆయా విభాగాల్లో కార్మికులకు నాక్ వృత్తి శిక్షణ ఇస్తుంది. ఈ నేపథ్యంలో నాక్‌ను మరింతగా బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ఇందుకోసం అయిదుగురు మంత్రులతో ఉపసంఘాన్ని నియమించారు. వివిధ ఇంజినీరింగు విభాగాలు, కార్పొరేషన్లు చేపట్టే ప్రాజెక్టుల అంచనా వ్యయంలో 0.1 శాతాన్ని నాక్ కోసం కేటాయించాలని ఉపసంఘం ప్రతిపాదించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. టెండరు విలువ ప్రకారం గుత్తేదారులకు చెల్లింపులు చేసే సమయంలో ఆ మొత్తాన్ని సంబంధిత ఇంజినీరింగు అధికారులు సమీకరించి నాక్‌కు జమ చేయాలని ఆదేశించింది.